తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
4 మే 2025
పేజీలు : 10

### అధికారుల జాప్యంతోనే

# తడిసిన ధాన్యం

◆ ఆంక్షలు లేకుండా కొనాలి ◆ బీఆర్ఎస్ నేతల డిమాండ్



**వనపర్తి,మే03 (జనంసాక్షి):**
కళ్ళాల్లో ఆరబోసిన యాసంగి వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనకుండా అధికారులు జాప్యం చేసినందుకే శుక్రవారం కురిసిన అకాల వర్షానికి వడ్లు తడిసి ముద్ద అయ్యాయని పలువురు బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్‌లో బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మాజీ మార్కెట్ కమిటీ



చైర్మెన్ పి.రమేష్ గౌడ్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, సింగిల్ విండోల చైర్మెన్లు వెంకట్రావ్, రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం వచ్చిన ధాన్యాని గన్ని బ్యాగులు లేవని,ట్రాన్స్‌ఫోర్ట్ లేదని నేటి వరకు కొనుగోళ్లు చేయకపోవడం వల్ల 30వేల బస్తాలు నీటి పాలు అయినాయని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్.రైతులకు అండగా ఉంటామని బి.ఆర్.ఎస్ నాయకుల భరోసానిచ్చారు. ప్రభుత్వం ధాన్యాని కొనుగోలు చేసేవరకు పోరాడుతామని రైతులను ఓదార్చారు.రైతులతో కలసి దాదాపు గంటసేపు రాస్తారోకో చేసి వాహనాలను స్తంభింపజేసి తమ నిరసన తెలిపారు.అక్కడికి చేరుకున్న తహసీల్దార్ తడసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్,గంధం పరంజ్యోతి, భానుప్రకాష్ రావు,మహేశ్వర్ రెడ్డి,ధర్మా నాయక్,నాగన్న యాదవ్,ఉంగ్లం తిరుమల్, గులాం ఖాదర్ ఖాన్, సూర్యవంశం గిరి,ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము,బాబు నాయక్,పాషా, నారాయణ నాయక్,రైతులు పాల్గొన్నారు.



## అకాల వర్షానికి తడిసిన ధాన్యం కొంటాం

- గత పాలకుల నిర్లక్ష్యమే మార్కెట్ యార్డులో తడిచిపోతున్న ధాన్యం
- బిఆర్ఎస్ పాపం వల్ల మార్కెట్ యార్డ్ లో వర్షపునీరు నిల్వ
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి బ్యూరో మే 03 జనంసాక్షి**
ఆకస్మికంగా ఈదురు గాలులు భారీ వర్షం వల్ల వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిపోయిన రైతుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని అకాల వర్షానికి రైతులు నష్టపోతున్నారని ఈ విషయం ప్రభుత్వం గమనించి తడిసిన ధాన్యం కొనుగోలు చేయడమే కాక రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మిగతా 2లో..

## పెండింగ్ డిఎ, పి.ఆర్.సి. విడుదల చెయ్యాలి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్ - మంత్రి జూపల్లిని కలిసిన యుటీఫ్ బృందం

**వీపనగండ్ల మే 04 (జనం సాక్షి)**
ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్‌సిని విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావును టిఎస్ యుటిఎఫ్ నాయకులు కోరారు. ఇటీవలే పదవి విరమణ పొందిన రిటైర్డ్ ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్‌ను ఇంట్లో శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ బృందం మంత్రిని కలిసి పలు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు చర్చించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సి వెంటనే ప్రకటించేందుకు చొరవ తీసుకోవాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య జిల్లా నాయకులు శ్రీనివాసులు గౌడ్ ,చిరంజీవి, అర్. రామన్ గౌడ్ జి.కృష్ణ, జిత్తేందర్,లక్ష్మణ్ గౌడ్,చిన్నస్వామి పాల్గొన్నారు.



## నీట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి



- మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష
- మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతి
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- పరీక్షకు హాజరు కానున్నారు 3,320మంది
- అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

2లో..

## త్వరలో ఉస్మాన్ నగర్ రిజర్వాయర్ ప్రారంభం

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నూతన రిజర్వాయర్ తో 27,497 ఇళ్లకు మంచినీటి సరఫరా

**అమీన్పూర్, మే 3 (జనం సాక్షి)**
శరవేగంగా విస్తరిస్తున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్‌లో మంచినీటి కొరతను తీర్చేందుకు శాశ్వత ప్రాతిపదికన నిర్మించిన నూతన రిజర్వాయర్‌ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో రూ.30 కోట్ల అంచనా వ్యయంతో 60 లక్షల లీటర్ల సామర్థ్యంతో 20 కిలోమీటర్ల పైపులైన్‌తో నిర్మించిన రిజర్వాయర్లను శనివారం ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన రిజర్వాయర్ ద్వారా ఉస్మాన్ నగర్ పరిధిలోని 55 కాలనీలకు మంచినీటి సరఫరా అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికి రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నూతన రిజర్వాయర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా విద్యుత్తు, మంచినీరు



అంతరాయం లేకుండా అందించినప్పుడే మరిగైన ప్రజా పాలన అందించినట్లు అవుతుందని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తమకు ప్రజలు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సుబ్బరాయుడు, డీజీఎంలు చంద్ర శేఖర్, శిరీష, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కమిషనర్ సంగా రెడ్డి, స్థానిక నాయకులు ఉమేష్, రవీందర్ రెడ్డి, నరసింహ, శ్యామ్ రావు, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 3(జనం సాక్షి) :** ఈ నెల 4వ తేదీన(ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 3,320మంది పరీక్షకు హాజరు కానున్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అందులో ఐ ఐటి కందిలో 1,2 పరీక్షా కేంద్రాలు, తార ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి 1 పరీక్ష కేంద్రాన్ని,జేఎన్టీయూ సుల్తాన్పూర్ లో 1,2 పరీక్షా కేంద్రాలు, కేంద్రీయ విద్యాలయం ఎద్దు మైలారంలో 1 పరీక్ష కేంద్రాన్ని,గవర్నమెంట్ హై స్కూల్ శివాజీ నగర్ లో 1 పరీక్ష కేంద్రం, మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లను, ఇతర ఎలాంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు అక్కడే పెన్నులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం కొంటాం

గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం వనపర్తి వ్యవసాయం మార్కెట్ యార్డులో నాసిరకపు పనులు చేపట్టి రైతులు పండించిన పంటను ఆరబోసుకోవడానికి అవకాశం లేకుండా సీసీ రోడ్లు డ్రైనేజీలు లేకుండా విచ్చలవిడిగా పనులు చేపట్టడం వల్లనే వర్షానికి రైతుల ధాన్యం తడిచిపోతుందని చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మార్కెట్ యార్డులో గుంతలు గుంతలు. ఎక్కడ చూసినా వర్షపు నీరు ప్రవహించకుండా నిలిచిపోతుందని గత పాలకుల అసమర్థత వల్లనే ఈ దుస్థితి నెలకొనదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతం మర్చిపోయి ప్రతిపక్ష పార్టీల నాయకులు రైతులను మభ్య పెట్టడానికి మోసం చేయడానికి మార్కెట్ యార్డ్ పైన ప్రభుత్వం పైన తప్పుడు నిందను మోపుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఏమి చేశారో ఒకసారి ఆలోచించుకోవాలని ఆయన సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ధాన్యం తడవకుండా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు. మెప్మా. ప్రాథమిక సహకార సంఘం పిఏసిఎస్‌ల ద్వారా మార్కెట్ యార్డ్ నుంచి రైతులకు కవర్లను పంపిణీ చేశామని ఎక్కడ కూడా ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి 16 నెలల సమయం కాకముందే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ మీద 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం ముఖ్యంగా రైతుల కోసం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ 24 గంటలు ప్రజా సంక్షేమమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నారని గతంలో పనిచేసిన నాయకులు హైదరాబాదుకు పరిమితమైన సంగతి ఆయన గుర్తు చేశారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతుందని ఆయన విమర్శించారు. 7 లక్షల కోట్ల అప్పు చేసిన గత ప్రభుత్వం పాపం వల్లనే ఈ రాష్ట్రంలో ప్రజలకు దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదని అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నారని ఆయన వెల్లడించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా రైస్ మిల్లులు లేకున్నా కూడా ధాన్యాన్ని ఇచ్చినట్లు 50వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన టిఆర్ఎస్ ప్రభుత్వం రైస్ మిల్లుల ప్రభుత్వం గా నడిచిందని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్ యజమానులను రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్ట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి 15 వేల కోట్ల రూపాయల నిధులను ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించారని ఆయన తెలిపారు. ప్రజలు రైతులు ఎవరు కూడా ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎల్లవేళలా అండదండలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.

# 19 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





**సంగారెడ్డి ప్రతినిధి, మే 3 (జనం సాక్షి)**
జిల్లాలో భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో భూ భారతి, గ్రామ రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించి భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఆర్ఐలతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కొండాపూర్ మండలంలో ఈ నెల 5 తేదీ నుండి 19తేదీ వరకు, 23 గ్రామాలలో గ్రామ స్థాయిలో భూ భారతి రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామాల్లో భూ సమస్యలు శాశ్వితంగా పరిష్కరించాలన్నారు. గ్రామ భూ భారతి రెవెన్యూ సదస్సులలో అధికారులు టీంలుగా ఏర్పడి,టీం వర్క్ చేయాలన్నారు. అధికారుల సమన్వయం తో పని చేయాలన్నారు. ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను, ఒక తహసిల్దార్‌ను, ఏంపీడివో, ఏం, పిఓల డెస్కులు తప్పనిసరి ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు ఇతర సమస్యలపై కూడా ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో టామ్ టామ్,వేసి విస్తృత ప్రచారం చేసి భూ భారతి రెవెన్యూ సదస్సులలో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. రెవెన్యూ చట్టంపై అధికారులు అవగాహన కల్గి ఉండాలన్నారు. భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే వారినుంచి దరఖాస్తులు పత్రాలు అందచేసి, క్షుణ్ణంగా పరిశీలించి జాగ్రత్తగా హెల్ప్ డెస్క్‌లో ఉన్న వారు మాత్రమే దరఖాస్తును నింపాలన్నారు. ప్రజలు వారి భూ సంబంధిత సమస్యలతో వచ్చినపుడు భూ పత్రాల జిరాక్స్ తీసుకొని సదస్సులో హాజరుకావాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యలను తెలుసుకొని ఆయా మండలాల్లో, గ్రామాల్లో ఉన్న సర్వే నంబర్‌కు ఆయా సమస్యకు ఒక కోడ్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి భూ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, జాగ్రత్తగా రికార్డు చేయాలన్నారు. అన్ని భూ సమస్యల ధరఖాస్తులను తిరస్కరించకుండా ఆన్లైన్ రికార్డు చేయాలన్నారు. ప్రతి భూ సమస్యను క్షేత్ర స్థాయిలో తనికి చేసి పరిష్కరించాలనీ పేర్కొన్నారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా టెంట్, తాగునీరు,సైన్ బోర్డులు, ఫ్లెక్సీలు,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డిఆర్ఓ పద్మజ రాణి, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, తాసిల్దార్ అశోక్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి నోచుకోని జగ్జీవన్ రామ్ విగ్రహం

**మక్తల్, మే 03 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణ కేంద్రంలోని నారాయణపేట మలుపు వద్ద అంబేద్కర్ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ఇటీవల కురిసిన తీవ్రమైన గాలివానల కారణంగా విగ్రహానికి కప్పిన వస్త్రం



చిరిగిపోయింది. ఈ విషయాన్ని కొందరు యువకులు సోషల్ మీడియాలో ఫోటోలతో సహా పోస్ట్ చేస్తూ, విగ్రహానికి తిరిగి కొత్త వస్త్రం ఏర్పాటు చేయాలని కోరారు.దీనిపై స్పందించిన స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన కర్రెం స్వామి, నర్సిములు తమ సొంత ఖర్చులతో నూతన వస్త్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని వారు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికైనా విగ్రహం ఏర్పాటు చేసిన వారు స్పందించి, త్వరలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. చాలా కాలంగా ప్రారంభోత్స వానికి ఎదురుచూస్తున్న ఈ విగ్రహానికి చిరిగిన వస్త్రం ఉండటం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దాతలు ముందుకు వచ్చి కొత్త వస్త్రం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని వారు అంటున్నారు. ఇకనైనా సంబంధిత విగ్రహ ఏర్పాటుదారులు స్పందించి, త్వరలో విగ్రహాన్ని ఆవిష్కరం చాలని కోరుతున్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి గొప్ప నాయకుని విగ్రహం ఆవిష్కర ణకు నోచుకోకపోవడం ఆయన పట్ల చూపి స్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ విగ్రహానికి ఘనంగా ప్రారంభోత్సవం జరుగుతుందని స్థానికులు ఆశిస్తున్నారు.

## 7న అనుగొండలో మెగా వైద్య శిబిరం



**- కరపత్రాలు ఆవిష్కరించిన లయన్స్ బృందం**

**మక్తల్, మే 03 (జనంసాక్షి)**
మండలంలోని అనుగొండ గ్రామంలో ఈనెల 7వ తేదీన లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో లయన్స్ డిస్ట్రిక్ట్ సెకండ్ గవర్నర్ శశికాంత్, లక్ష్మణ్ సహకారంతో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా అనకొండ గ్రామం తోపాటు చిట్టుపక్కల గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడు టీవీ చారి సూచించారు. మెగా వైద్య శిబిరంకు సంబంధించి కరపత్రాలను మక్తల్ లయన్స్ క్లబ్ ఆవరణలో లైన్స్ బృందం సమక్షంలో ఆవిష్కరించారు.

మెగా వైద్య శిబిరంలో మలక్ పెట్ యశోద హాస్పిటల్ వైద్య సిబ్బందితోపాటు అన్ని విభాగాలకు సంబంధించి ఇతర వైద్య నిపుణులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహబూబ్‌గర్ లయన్స్ క్లబ్ సభ్యులు రాములు, లక్ష్మణ్, మక్తల్ లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, అనుగొండ శ్రీనివాస్, సూగురు జైపాల్ రెడ్డి, నాగరాజు, మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- తాసిల్దార్ అబ్దుల్ మన్నన్**

**చిన్న శంకరం పేట మే 3 (జనం సాక్షి)**
మండలంలోని సూరారం బాగిర్తిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను చిన్న శంకరంపేట తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ పరిశీలించారు. ధాన్యాన్ని కాంటా చేసి వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని ఆయన నిర్వాహకులకు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు సదుపాయం టెంట్లు ఉండాలని నిర్వాహకులకు తెలిపారు.



# 5 నుండి భూ భారతి రెవెన్యూ సదస్సులు

**- గోపాల్ పేట్ ఎమ్మార్వో ఆర్. పాండు**



**రేవల్లి, మే 03 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులోకి వచ్చిన సందర్భంగా గ్రామాలలోని రైతులు తమకు ఉన్న భూ సమస్యల గురించి అధికారులకు దరఖాస్తు చేసుకొనుటకు తమ గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు గోపాల్ పేట్ ఎమ్మార్వో ఆర్. పాండు శనివారం తెలిపారు. 05.05.2025 రోజు నుండి 13.05.2025 వరకు గ్రామాల వారీగా షెడ్యూలు క్రింది వివరంగా ఉన్నాయి. తేదీ 05-05-2025 చెన్నూరు, జయన్న తిరుమలాపూర్, గ్రామ పంచాయతీ కార్యాలయములో, తేదీ 6-5-2025 తాడిపర్తి మున్ననూరు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 7-5-2025 చాకలి పల్లి, పోలికపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 8-5-2025, 9-5-2025 ఏదుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 12-5-2025, 13-5-2025 గోపాల్ పేట్, బుద్ధారం గ్రామపంచాయతీ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని అన్నారు. రైతులు గ్రామ పెద్దలు, గ్రామ మాజీ ప్రజా పతినిధులు అందరు సకాలంలో పాల్గొని తమకున్న భూ సమస్యల గురించి అధికారులకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 ల వరకు దరఖాస్తు చేసుకోగలరని గోపాల్ పేట్ ఎమ్మార్వో ఆర్. పాండు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు



**గద్వాల నడిగడ్డ, మే 3 (జనం సాక్షి)**
నూతన లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎల్.శ్రీనివాస రావు భాధ్యతలు చేపట్టి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను కలిసి పూల మొక్కను అందజేశారు. ఎల్.శ్రీనివాస రావు గతంలో నాగర్ కర్నూల పనిచేశారు. గద్వాల జిల్లాలో ఈ పదవిలో ఉన్న అయ్యప్ప రెడ్డి బదిలీ కావడంతో శ్రీనివాస రావు ఈ బాధ్యతలకు నియమించారు.

## కఠోర సాధనతో అనుకున్నది సాధించవచ్చు

### మదర్స్ ల్యాప్ విద్యార్థులను సన్మానించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి టౌన్ మే 03 జనంసాక్షి**
విలువైన సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే మీరు అనుకున్నది సాధించవచ్చని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా శనివారం విద్యార్థులను ఎస్పీ రావుల గిరిధర్ సన్మానించి అభినందించారు. ఈ పాఠశాలకు చెందిన కే.సింధుశ్రీ 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి వనపర్తి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి 538, అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద లాంటి మహాత్ములను ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు సేవా భావం కలిగి ఉండాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని, చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండి తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాప్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎండి.అబ్దుల్ ముబీన్ పాల్గొన్నారు.

# పాలకుల వైఫల్యంతో యువశక్తి నిర్వీర్యం : ఏఐవైఎఫ్




**వనపర్తి బ్యూరో మే 03 జనంసాక్షి**
దేశం, రాష్ట్రంలో పాలకుల వైఫల్యంతో విలువైన యువశక్తి నిర్వీర్యం అవుతోందని ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కార్యాలయం వద్ద ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం జరిపారు. రమేష్ ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఇంచార్జ్ రమేష్ తో పాటు జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఎండి కుతుబ్ మాట్లాడుతూ.. దేశంలో అత్యధికంగా యువకులు ఉన్నా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించి దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయటంలో పాలకులు విఫలమయ్యారన్నారు. బిజెపి అధికారంలోకొచ్చి 11 ఏళ్లు అయిందన్నారు. తొలిసారి అధికారంలోకి రావడానికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నరేంద్ర మోడీ ఆశ చూపి నిరుద్యోగులతో ఓట్లు వేయించుకొని ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేశారన్నారు. స్వయం ఉపాధికి యువత సిద్ధంగా ఉన్న, యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకు రుణాలను ఇప్పించడం లేదన్నారు. ఉద్యోగ ఉపాధి లేక నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతున్నారన్నారు. ఈ వైపల్యం నుంచి యువత దృష్టిని మళ్లించేందుకు బిజెపి మతం, దేశభక్తి ముసుగులో రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలైనా54 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని సుమారు రెండు లక్షల ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఏఐవైఎఫ్ యువతకు ఉద్యోగం ఉపాధి కోసం పోరాడుతోందని, మతం, మూఢ నమ్మకాలపై చైతన్యం కలిగించేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. యువత ఏఐవైఎఫ్‌లో చేరి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ప్రధాన కార్యదర్శి కుతుబ్, నేతలు మహబూబ్, శ్రీకాంత్, చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాలి వానలు...కరెంటు కష్టాలు



**పెబ్బేరు మే 3 (జనం సాక్షి)**
ముందస్తుగానే గాలివానలు మొదలయ్యాయి. దీంతో కరెంటు కష్టాలు కనిపిస్తున్నాయి. పెబ్బేరు మండల కేంద్రంలో శుక్రవారం సాయంకాలం ఒక్కసారిగా ఈదురుగాలి మొదలయ్యాయి. చూస్తుండగానే పెద్ద గాలివాన మొదలైంది. దీంతో అప్పటివరకు ఊహించని పరిస్థితి కావడంతో అయోమయానికి గురయ్యారు. గాలి వానలు మొదలు కావడంతో అంబేద్కర్ కాలనీ సమీపంలో కరెంటు తీగలు తెగిపోయాయి. చెలిమిళ్ళ శివారులో విద్యుత్ స్తంభం విరిగిపడింది. దీంతో కరెంటు స్తంభించిపోయింది. మండల విద్యుత్ శాఖ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది ఆగ మేఘాల మీద లైన్ క్లియర్ చేసి కరెంటు విడుదల చేశారు. వర్షాకాలంలో కరెంట్ కష్టాలు వినియోగదారులకు సర్వసాధారణం అయినప్పటికీ విద్యుత్ శాఖ సిబ్బంది ప్రాణాలకు తెగించి కరెంటును సరఫరా చేశారు. డ్రైనేజీ సమీపంలో ఉండే విద్యుత్ స్తంభాలు ఎక్కడ వల్ల ప్రాణాలు సైతం పోతుంటాయని వారి పనితీరు చూస్తేనే అర్థమవుతుంది. ఇవేమి తెలియని వాళ్లకు ఏమి పట్టవు. విద్యుత్ పట్టణ సిబ్బంది పనితీరు పట్ల ప్రజలు వర్షం వ్యక్తం చేశారు.

# నేడే ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశం

**- పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్**



**గద్వాల నడిగడ్డ, మే 3 (జనం సాక్షి)**
నేడే ఆదివారం ఉదయం 10 గంటలకు గద్వాలలోని వాల్మీకి భవన్ నల్లకుంట యందు ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివాసీల జీవించే హక్కుకైపౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు సిపిఐ, సిపిఎం,బిఆర్ఎస్, బహుజన,బహుజన రాజ్యసమితి,కాంగ్రెస్,ఆ పార్టీ,ప్రజా సంఘాలు కె ఎన్ పి ఎస్, టీపీఎఫ్, సి ఎం ఎస్,తెలంగాణ రైతాంగ సమితి, పాలమూరు అధ్యయన వేదిక,దళిత ఐక్యవేదిక, కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎండి సుభాన్ అన్నారు.

# తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో



**వీపనగండ్ల, మే 3 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు హార్టిక ల్చర్ తోటల పెంపకానికి 2025-2026 సంవత్సరా నికాను దరఖాస్తు చేసుకోవాలని పత్రికా విలేకరుల సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా మామిడి, కొబ్బరి, బత్తాయి, నిమ్మ, దానిమ్మ, ఆయిల్ ఫామ్, డ్రాగన్ ఫ్రూట్, మునగ తోటల పెంపకం కోసం పథకం ద్వారా 100% సబ్సిడీ రైతులకు ఇస్తారని అన్నారు. ఈ పథకం అర్హత పొందడానికి రైతులకు భార్యాభర్తలకు ఇద్దరికీ కలిపి నీటి వసతి తో కూడిన 5 ఎకరాల లోపు భూమి ఉండాలని తెలిపారు. తోటల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు పత్రం, ఉపాధి హామీ పథకం కార్డు, భార్యాభర్త ఆధార్ కార్డు, ఆర్ ఓ ఆర్ వన్ బి, రైతు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గ్రామపంచాయతీ కార్యదర్శి ఇవ్వాలని ఎంపీడీవో తెలిపారు.

# ధర్మరాజు పల్లి చెరువు కట్ట పనులను ప్రారంభించిన పిఎస్‌సిఎస్ చైర్మన్



**తూప్రాన్ మే 3 (జనం సాక్షి):**
ధర్మరాజు పల్లి పెద్ద చెరువు కట్ట అభివృద్ధి పనులకు ఐటిసి మనోహరాబాద్ కంపెనీ వారు ముందుకు రావడం సంతోషమని ఇక ముందు అనేక సేవా కార్యక్రమాలు గ్రామాలలో చేపట్టాలని పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాల కృష్ణారెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండలం ధర్మరాజు పల్లిలో పెద్ద చెరువు కట్ట వెడల్పు పనులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు పెద్ద చెరువు కట్ట ప్రస్తుత మూడుముంటల వెడల్పుతో ఉండదని దానిని ఐదు మీటర్ల వెడల్పు వరకు పెంచి చెరువు మట్టిని పోయడానికి ఐటిసి సంస్థ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే వాకిటి

**కృష్ణ, మే 3 (జనం సాక్షి):**

మండలం గుడేబల్లూర్ గ్రామం శివారులో ఉన్న టై రోడ్ చెక్ పోస్ట్ వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామి, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే డా వాకిటి శ్రీహరి మహోత్సవ సందర్భంగా పంచలోహ విగ్రహాలకు జలాభిషేకం చేసి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు, ఎమ్మెల్యే కు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజప్ప గౌడ, రవికుమార్, కున్సి నాగేందర్,హనుమంతు, గ్రామ పెద్దలు, నాగేశ్వరరావు ,విజయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భక్తులు పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య శిబిరం విజయవంతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 3 (జనం సాక్షి):** హైదరాబాద్ ఇందిరా ఐవిఫ్ హాస్పిటల్ లిమిటెడ్, గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్‌లో నిర్వహించిన పిల్లలు లేని దంపతులకు ఉచిత సాఫల్యత శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ గైనకాలాజిస్ట్‌లు డాక్టర్స్ శిరీష ఐషా ఫాతిమా, గీత 40మంది స్త్రీలకు కౌన్సిలింగ్ ఇస్తూ తగు సూచనలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతు పిల్లలు లేని దంపతులు సరైన సమయంలో సంబంధిత వైద్యులను సంప్రదించి ప్రత్యేక పరీక్షలు చేయించుకుని తగు వైద్యం తీసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ సనిఉల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20న జాతీయ సమ్మెలోకి ఆశాలు

**- సమ్మె నోటీసు అందజేసిన యూనియన్ నేతలు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 3 (జనం సాక్షి):**

ఈనెల 20న దేశవ్యాప్తంగా జాతీయ సమ్మెలో జిల్లాలో వివిధ పి హెచ్ సి పరిధిలో ఉన్న ఆశాలందరు పాల్గొనబోతున్నామని, డిఎంహెచ్ఓ జయచంద్ర మోహన్‌కు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి వెంకట్రామిరెడ్డి, బండమీది బలరాం ఆశా యూనియన్ జిల్లా అద్యక్షులు బాలమణి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శతాబ్ది కాలంగా కార్మిక వర్గం పోరాడి అనేక త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి రద్దుచేసి, కొన్ని రద్దు చేసి యజమానులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లు తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా మే 20 సమ్మె జరగబోతున్నదని తెలిపారు. కార్మిక కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరమవుతుందని, కార్మికుల సమిష్టి బేరసాల శక్తిని నిర్వీర్యము చేయబడుతుందని, ఉద్యోగ అభద్రత, ఉపాధి తదితర సమస్యలు తీవ్రతరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని పరిస్థితులను అన్నిటినీ సమీక్ష చేసి కేంద్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మే 20న దేశ వ్యాప్తంగ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. మండల కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనలో ఆశలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆశ యూనియన్ జిల్లా నేతలు శ్రీదేవి,పార్వతిలు ఉన్నారు.

# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

- భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'పేట'లో మెగా జాబ్ మేళా
- వందలాదిగా హాజరైన యువత
- ఉద్యోగాలు రావడంతో మురిసిపోయిన నిరుద్యోగులు



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 3 (జనం సాక్షి):**
భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ అయ్యింది.భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శనివారం నారాయణపేట పట్టణంలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నారాయణపేట జిల్లాతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. అంతకుముందు తనకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులచే డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమాన్ని ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తాను పుట్టిన గడ్డను అభివృద్ధి చేసుకునే క్రమంలో రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేటలో ఉన్న సమస్యల పరిష్కారంతో పాటు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం హర్షనీయమని అన్నారు. ఇప్పటికే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, లాప్ టాపుల అందజేత, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించడం, అనేక దేవాలయాల పునర్మిణాలకు సహకరించడం జరిగిందని పేర్కొన్నారు.

### నిరుద్యోగుల నుండి భారీ స్పందన

భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలో శనివారం నిర్వహించిన మెగా జామేలకు నిరుద్యోగుల నుండి విశేష స్పందన లభించింది. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి మెగా జాబ్ మేళా ను నిర్వహించి ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించడం పట్ల నిరుద్యోగుల కుటుంబ సభ్యులు, జాబ్ మేళాకు వచ్చిన అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగుల కోసం ఇప్పటివరకు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయలేదని, భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి తమకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉంది అని పలువురు నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి జాబ్ మేళాను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూలకు హాజరై 380 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా, అందులో 80 మంది నిరుద్యోగ యువతకు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు రావడంతో నిరుద్యోగులు మురిసిపోయారు. అంతకుముందు నిర్వాహకులు వివిధ కంపనీల ప్రతినిధులను, అధ్యాపకులను, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మణిమాల, వేణుగోపాల్, అంజయ్య, ఫౌండేషన్ సభ్యులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందులో భాగంగా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా మెగా ఉద్యోగ మేళాను నిర్వహించినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం

**- పాల్గొన్న రేవల్లి ఎంపీడీవో నరసింహారెడ్డి**

**రేవల్లి, మే 03 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రేవల్లి ఎంపీడీవో నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 400 చదరపు గజాల నుండి 600 చదరపు గజాలు మించకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే ఎక్కువ కట్టుకుంటే వారిని అనర్హులుగా గుర్తిస్తామన్నారు. గ్రామంలో మొత్తం 116 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని, ఇప్పటివరకు 51 మందికి మార్కింగ్ చేశామన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తి అయిన వారు 12 మందిని గుర్తించామని, అందులో ముగ్గురికి మొదటి విడతలో బేస్మెంట్ బిల్లు లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ అయ్యాయి అన్నారు. మిగిలిన 65 మంది ఇంకా మార్కింగ్ చేసుకోవాల్సి ఉందని, ప్రభుత్వం ఈ నెల 10వ తేదీ వరకు మార్కింగ్ చేయకపోతే వారిని అనర్హులుగా గుర్తించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కట్టుకునే వారికి మంజూరు చేస్తుందని రేవల్లి మండల ఎంపీడీవో నరసింహారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్పునూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.







## సంక్షేమ పథకాలే ధ్యేయంగా ప్రభుత్వం

**- జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకటేష్**

**- ముఖ్యమంత్రి, మంత్రి జూపల్లి కృష్ణారావు వాళ్లకు ధన్యవాదాలు తెలిపిన ఇంద్రకంటి**

**వీపనగండ్ల, మే 4 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో సంగినేనిపల్లి గ్రామానికి చెందిన ఎం కురుమయ్య రూ.38000 కత్తి రాజేశ్వరి రూ.35 వేలు, సగనముని శ్రీరామ్ రూ.22500 అల్లే నారాయణ రూ.32,500/- సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్నారు. పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మౌలాలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి, ధనుంజయుడు, మీసాల మోహన్, వడ్డే నాగరాజు, శ్యామ్ సుందర్ రెడ్డి, మీసాల కురుమయ్య, పి.మోహన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి



**ఆర్డీఓ రామచంద్రనాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 3 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని ఆర్డీఓ రామచంద్ర నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మాదక ద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రాంతాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యాయని ఆయన తెలిపారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్‌పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టడం జరిగిందని డిఎస్పీ వివరించారు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్డీఓ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. గతంలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ఉన్నాయని, జూన్ లో మళ్ళీ నిర్వహిస్తామని డిఐఈఓ సుదర్శన్ తెలిపారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం,ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇక ముందు జరిగే యాంటి నార్కోటిక్ సమావేశాలకు ఆయా శాఖల ఆధ్వర్యం లో డ్రగ్స్ నిషేధంపై నిర్వహించిన కార్యక్రమాల నివేదికను తయారుచేసి తీసుకురావాలని ఆర్డీఓ ఆదేశించారు. మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, ఈ సందర్భంగా ఆర్డీఓ కోరారు. టీజీ యాంటీ నార్కోటిక్ బ్యూరో డి.ఎస్.పి బుచ్చయ్య మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నిషేధానికి సంబంధించిన శాఖల జిల్లా స్థాయి అధికారులతో యాంటి నార్కోటిక్ నారాయణపేట పేరిట ఒక వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి ప్రతి నెల జరిగే యాంటి నార్కోటిక్ మీటింగ్‌లలో నమోదు చేసిన మినిట్స్ ను ఇన్ టైంలో అప్ లోడ్ చేయాలని కోరారు. సమావేశాల్లో చర్చించిన అంశాలు, డ్రగ్స్ నిషేధానికి శాఖల వారీగా తీసుకున్న చర్యలను గ్రూప్‌లో షేర్ చేయాలని సూచించారు. ఏమైనా మత్తు పదార్థాలు దొరికితే అవి ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయనే కోణంలో విచారణ చేయాలని చెప్పారు. కల్తీ కల్లుకు వినియోగించే ఆల్ఫ్రాజోలం జిల్లాలో ఎక్కడైనా సరఫరా అవుతుందా అని నిఘా పెట్టాలన్నారు. కల్లు కాంపౌండ్లను కూడా తనిఖీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, ఎక్సైజ్ సీఐలు పురుషోత్తం రెడ్డి, గురువయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి భిక్షపతి, సి సెక్షన్ అధికారిని పాల్గొన్నారు. చివరగా టీ జీ యాంటి నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధం పై అవగాహన కల్పించేందుకు ముద్రించిన వాల్ పోస్టర్లను అధికారులు ఆవిష్కరించారు.

## ‘బాలికలని రక్షిద్దాం - బాలికలను చదివిద్దాం’



**మల్దకల్ మే3(జనంసాక్షి)** మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సరోజ చిట్టెమ్మ శనివారం మల్దకల్ మండలంలోని ఉపాధి హామీ కూలీలకు బేటి బచావో బేటి పడావో (బాలికలని రక్షిద్దాం బాలికలను చదివిద్దాం) ఆడపిల్లలు కచ్చితంగా చదువుకునేటట్లు చూడాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అక్రమాలను దృష్టిలో పెట్టుకొని,బాల్య వివాహాల నిరోధక చట్టం, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిరోధక చట్టం, గురించి అవగాహన కల్పించారు. ఆపదలో ఎవరైనా బాలలు కనిపించినట్టయితే 1098 కి సమాచారం అందించగలరని, 1098తో పాటు 181, 1930 ,100, మొదలైన హెల్ప్ లైన్ ల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారిఅమృత్ కుమార్, రాజశేఖర్ మేటీ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ గ్రానైట్ అనుమతులు రద్దు చేయాలి

**- కల్వకుర్తి ఆర్డీవో శ్రీనుకు రైతులు, నాయకుల వినతి**



**చారకొండ, మే 3 (జనంసాక్షి)** మండలంలోని సిరసనగండ్ల గ్రామంలోని 182 సర్వే నంబర్లో బ్లాక్ గ్రానైట్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిరసనగండ్ల గ్రామస్థులు, రైతులు శనివారం కల్వకుర్తిలో ఆర్డీవో శ్రీను, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ మునిర్‌కు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు, రైతులు మాట్లాడుతూ గ్రానైట్ తవ్వకాలతో సమీపంలోని వ్యవసాయ పొలాల్లో దుమ్ము, దూళితో పాటు సాగు చేసిన పంటలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. గ్రానైట్ అనమతులు రద్దు చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, తిరుమలేష్ నాయక్, గ్యార సురేష్, మాజీ ఉపసర్పంచ్ పసుల శ్రీను, మాదిగ జాగృతి సంఘం జిల్లా నాయకుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట్ నూతన తహసిల్దార్‌గా పాండు



**రేవల్లి, మే 03 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ నూతన తహసిల్దార్ గా ఆర్. పాండు శని వారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కలెక్టర్ పేషీలో సెక్షన్ సూపర్ డెంట్‌గా పనిచేస్తూ బదిలీపై గోపాల్ పేట నూతన తహసిల్దార్‌గా వచ్చినట్లు తెలిపారు. అంతకు ముందుకు ఖిల్లా ఘణపురం మండలం తాసిల్దారుగా పనిచేసినట్లు ఆయన తెలిపారు.

## చారకొండ మండల బిజెపి అధ్యక్షుడిగా కృష్ణ

**చారకొండ, మే 3 (జనంసాక్షి)** మండలంలోని సిరసనగండ్ల గ్రామానికి చెందిన చెలమోని కృష్ణ బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు కృష్ణకు నీయమక పత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడుతూ బీజేపీ మండల అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా నాయకత్వం, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**జడ్చర్ల, మే 3 (జనం సాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట దగ్గర 44వ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కావేరమ్మపేటకు చెందిన సాయిరి ఆంజనేయులు (38) శనివారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో 44వ జాతీయ రహదారిపై ఏఎస్ఆర్ గార్డెన్ ఎదురుగా తన భార్యను ఆటో ఎక్కించేందుకు వెళ్లి తిరిగి కావేరమ్మపేట గ్రామంలోకి వచ్చేందుకు రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలైన ఆంజనేయులును ఆస్పత్రికి తరలించగా తీవ్రంగా గాయపడ్డ ఆంజనేయులు మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**



**వనపర్తి బ్యూరో మే 03 జనంసాక్షి** ఓటమి భయంతోనే సీఎంరేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని,వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మండల ఇన్చార్జి ఏ.రామన్ గౌడ్ లు ఎద్దేవా చేశారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకై మండల ఇన్చార్జి, అధ్యక్షులు ,సీనియర్ నాయకుల సమక్షంలో నూతన మండల పదాధికారులు ,కార్యవర్గ సభ్యుల పదవికి నామినేషన్లను తీసుకోవడం జరుగుతుందని, మండల బాధ్యత కై నామినేషన్ వేయుచున్న అభ్యర్థులు సంస్థాగతంగా పార్టీ విస్తరణకు క్షేత్రస్థాయిలో అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి లబ్ధిదారులకు అందే విధంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈవో ఝాన్సీరాణి**

**చారకొండ, మే 3 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో ఝాన్సీరాణి, కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు మండలంలోని చారకొండ, జూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఈ నెల 5 నుంచి 15 రోజుల పాటు నిర్వహించే శిక్షణ శిబిరంలో యోగా, కరాటే, వినోదాత్మక కార్యక్రమాలతో పాటు ఇంగ్లీష్, గణితంలో బేసిక్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.





## బిజెపి మండల నాయకుల సమావేశం

**రేవల్లి, మే 03 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండల కేంద్రంలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల ఇన్చార్జ్ రమణ గారి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ పార్టీ పలోపేతానికి, మండలంలోని ప్రతి గ్రామం నుంచి కమిటీలో పాలుపంచుకోవాలని సూచించారు. అన్ని వర్గాలకు చెందిన కార్యకర్తలు సభ్యులుగా ఉండాలని సూచించారు. మండల కమిటీలో పోటీపడవలసిన వారు నామినేషన్ పత్రాలు సమర్పించాలని వివరించారు. అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు జరుగుతున్న ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొన వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం జిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణ యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ కుమార్, మండల మాజీ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, నాగరాజు, వామన్ గౌడ్, సురేష్ గౌడ్, ఎస్ సి మోర్చా మండల అధ్యక్షుడు నారాయణ, శివకుమార్, ముఖ్య బీజేవైఎం మండల అధ్యక్షుడు శివకుమార్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్న టీ యాప్




**గద్వాల్ రూరల్ మే 3 జనంసాక్షి :** మీసేవ సెంటర్‌లోని టీ యాప్‌కు సంబంధించి యాప్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. యూజర్ ఐడిలతో లాగిన్ అయ్యి ఆన్లైన్ పేమెంట్‌ల ద్వారా ఈసీలు సీసీలు స్టాంపుల చలానాలు ఆన్లైన్ చేస్తున్నారు. ఇట్టి ఆన్లైన్ చేసిన నంబర్లకు డబ్బులు కట్ అవుతున్నాయి. డబ్బులు కట్ అయిన తరువాత ఫెయిల్ అయినట్టు మెసేజ్‌లు వస్తున్నాయి. ఇందుకు సంబంధించిన ఆన్లైన్ పేమెంట్లు తిరిగి యూజర్ చలానాకి కట్ అయిన నగదు వారి అకౌంట్లో జమ కావట్లేదు. ఇట్టి సమస్యను పరిష్కారం కొరకు మీ సేవకు సంప్రదించిన టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించగా కట్ అయిన డబ్బులు కొన్ని రోజుల తర్వాత వారి బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని వెల్లడిస్తున్నారు. ఈ సమస్యపై ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నట్లు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యను త్వరగా పరిష్కరించగలరని ప్రజలు కోరుతున్నారు.

## మద్యానికి బానిసై..



**పాపన్నపేట,మే 03(జనంసాక్షి):** నార్సింగి గ్రామంలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బోడ యాదయ్య(48) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసగా మారాడు. మద్యం మత్తులో ఇంట్లో గొడవ పడేవాడు. జీవితంపై విరక్తి చెందిన యాదయ్య శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

## గన్ని బ్యాగులు లేక రైతుల అవస్థలు

**మల్దకల్,మే 3(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అమ్మకానికి తెచ్చిన వడ్లను తరలించేందుకు గన్ని బ్యాగులు లేక కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఏ రోజుకు ఆ రోజు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం గోదాములకు తరలించేందుకు తగినన్ని గన్ని బ్యాగులను ఏర్పాటు చేయాల్సిన పౌరసరఫరాల శాఖ అసలు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపించారు. తాము కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం ఎక్కడ పోయాలో అర్థం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే గాలి వానలతో శతమతమ వుతున్న రైతులకు చివరకు కొనుగోలు కేంద్రాలలో కూడా ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గన్ని బ్యాగులను స్టాక్ ఉంచి రైతులకు మేలు చేయాలని కోరుతున్నారు.



# నీట్‌కు పటిష్ట బందోబస్తు

**- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



**గద్వాల నడిగడ్డ, మే 3 (జనం సాక్షి):** 4వ తేదీ ఆదివారం జరగనున్న నీట్ పరీక్ష దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కేంద్రంలో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ ,బందోబస్తు ఏర్పాట్లపై శనివారము జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో పరీక్షలు జరిగే బాలికల ఉన్నత పాఠశాల ఓల్డ్ బస్ స్టాండ్, బాలుర ఉన్నత పాఠశాల పారాడైస్ ఫంక్షన్ హాల్, ప్రభుత్వా జూనియర్ కళాశాల కోట డిగ్రీ కళాశాలలో 1,029 మంది అభ్యర్థులు హాజరుకానున్నారనీ, ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ లోపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, కేంద్రా ల దగ్గర పటిష్ట బందోబస్తు నిర్వహించడంతో పాటు పకడ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూ డదని తెలియజేశారు. షూస్, సాక్స్,బెల్ట్, బంగారు, వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని సూచిం చారు. ఫుల్ షర్ట్స్‌కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెం ట్, పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్‌కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని జిల్లా ఎస్పీ అభ్యర్థులు సూచనలు చేశారు. ఈ సమీక్షలో డి.ఎస్పి వై.మొగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఆర్.ఐ వెంకటేశ్, గద్వాల టౌన్, మల్దకల్, ధరూర్ ఎస్సైలు ఉన్నారు.



## సత్యాత్మ తీర్థస్వాముల పీఠాధిరోహణ

**గద్వాల్ రూరల్ మే 3 జనంసాక్షి :** శ్రీ మద్వాచార్య మూల మహా సంస్థానం శ్రీమత్ ఉత్తరాది మఠాదీశులైన1008 సత్యాత్మ తీర్థస్వాముల వారి 30వ సంవత్సర పీఠాధిరోహణ పట్టాభిషేకం తమిళనాడు రాష్ట్రంలోని విల్లుపురం జిల్లా తిరుకోయుళ్లూరు నందు పినాకిని నదీతీరంన వేలాది మంది భక్తుల సమక్షంలో శనివారం జరుగుతున్నందున జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో భీమ్ నగర్ కాలనీలో రాఘవేంద్ర స్వామి దేవాలయం నందు ఆయుష్ హెూమం నిర్వహించి, వేద పండితుల సన్మానం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా సి. కిషన్ రావు,డా సి. రామారావు,సి. లక్ష్మణ్ రావు,సి. గురురాజరావు, ఐఎఫ్ఎస్ ఇండియన్ ఫారిన్ సర్వీస్ సి. గోపాలరావు, సి. భీమ్ సేన్ రావు అడ్వకేట్, అర్చకులు, పండితులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు వేసవి సెలవులు హర్షణీయం

**- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న అంగన్వాడీ కార్యకర్తలు**



**వీపనగండ్ల, మే 3 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ఎండ తీవ్రత దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలకు మే నెల 30 రోజులు వేసవి సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు ప్రభుత్వ సెలవులు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క సెలవులు ప్రకటించడం పైన కృతజ్ఞతలు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు మండరాజు, కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి. మురళి ప్రభుత్వ సెలవులు ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కేంద్రాల అంగన్వాడి ఉపాధ్యాయులు సుగుణ భాయ్, సువర్ణ, మహేశ్వరి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం.. ఆపై పోలీసులపైనే దాడి

**శివ్వంపేట మే 3 జనంసాక్షి:** సమాజంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఎక్కడ ఏ నేరం జరిగిన అక్కడికి క్షణాల్లో వాలిపోయి శాంతి భద్రతలను పర్యవేక్షించే పోలీసులకే సమాజంలో నానాటికి రక్షణ కరువవుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏఎస్ఐ శ్రీనివాస్ శివంపేట పోలీస్ స్టేషన్‌లో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆదేశాల మేరకు పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నాము. ఈ నెల 3న సాయింత్రం 6:30 గంటల సమయంలో శివంపేట్ గ్రామ శివారులోని భారత్ గ్యాస్ గోదాం వద్ద తూప్రాన్ నుండి నర్సాపూర్ వెళ్ళే రోడ్డు వద్ద నాతో పాటు పోలీసు సిబ్బంది ఎం. మహేందర్, పి. సుధాకర్ పిసిలతో వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తుండగా ఒక బైక్ టీ ఎస్ 08 జేకే 7592, మరో బైక్ టీ ఎస్ 15 ఎఫ్ఎం 6833 గల వీటిపై మొత్తం అయిదుగురు వ్యక్తులు, వారిలో ఒక బైక్ పై ఇద్దరు వ్యక్తులు, మరో బైక్‌పై ముగ్గురు వ్యక్తులు ఉన్నారని, ఈ బైక్లను వారు అతివేగంగా, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా శివంపేట్ నుండి చండి వైపుగా వెళ్తుంటే వారిని ఆపి, తనిఖీ చేయబోగా అట్టి అయిదుగురు వ్యక్తులు మమ్మల్ని ఎందుకు ఆపినారంటు బూతు మాటలు తిట్టి, అట్టి వ్యక్తులు మా ముగ్గురి గల్లా పట్టి చేతులతో దాడి చేశారని తెలిపారు. అందులో ఒక వ్యక్తి అతని చేతిలో ఉన్న బెట్టుతో కొట్టగా పోలీసు సిబ్బందికి కమిలిన గాయాలు అయ్యాయి. ఏఎస్ఐ అయిన నన్ను కూడా కొట్టగా చేతికి గీరిన గాయం అయినది. వెంటనే అక్కడికి ఆపడానికి వచ్చిన పి. యాదయ్య, పిసి, ఎస్. హరీష్ పీసీ లను కూడా భూతుమాటలు తిట్టి, చేతులతో కొట్టినారు అక్కడే భారత్ గ్యాస్ పనిచేసే సిబ్బంది చూసి అక్కడికి వచ్చి వారిని నిలువరించారు. వెంటనే వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా, పీఎస్‌లో కూడా సెక్షన్ ఇంచార్జిగా ఉన్నా ఇ. సాయిలు హెచ్ సిని కూడా భూతుమాటలు తిట్టి గల్లాపట్టి చేతులతో కొట్టినారు. మాపై దాడులకు పాల్పడిన వారి పేర్లు తెలుసుకోగా ఎండీ. రవీద్ గోమారం, బానావత్ సైద నాయక్, బుక్య, భీమానాయక్, సగ్లోత్ గోపి నాయక్, బానావత్ నందు నాయక్ అని తెలింది. బెట్టెతో కొట్టిన వ్యక్తి ఎండీ. రషీద్ అని తెలిసింది. పోలీసు విధులకు ఆటంకం కలిగించి, భూతుమాటలు తిట్టి, చేతులతో, బెట్టతో దాడిచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

## వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, మే 3 (జనం సాక్షి):** వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ మేరకు శనివారం నాడు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. వేసవిలో భానుడి ప్రతాపం రోజు రోజుకి తీవ్రరూపం దాల్చి ప్రజలను అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్న నేపథ్యంలో వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లే వాళ్లే కాదు.. ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు కూడా వడదెబ్బకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని ఈ సందర్భంగా కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే.. ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశం ఉంటుందని, వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే, శరీరానికి తగినంత నీరు అందించడం, ఎండ తగలకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవడం,తేలికైన దుస్తులు ధరించడం, మధ్యాహ్నా వేళలో బయటకు వెళ్లకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసివస్తే గొడుగు , వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం వంటి పలు సూచనలు చేశారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మెదక్, మే 3 (జనం సాక్షి):**
కేంద్ర క్యాబినెట్‌లో కులగణన జనగణన ఆమోదం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం వద్ద శనివారం పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా కేంద్రమైన మెదక్‌లో నూతనంగా నిర్మిస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీ కార్యాలయ పనులను మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పరిశీలించారు. జిల్లా ఇన్చార్జ్ రంగుల శంకర్ నేత, జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా నాయకులు నాగరాజు, హవేలీ ఘనాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మండల నాయకుడు శ్యామ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈనెల 5వ తేదీన సోమవారం రోజు సాయంత్రం 4 గంటలకు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల సంఘటన సంరచనా కార్యశాల నిర్వహించడం జరుగుతుందని జిల్లా బిజెపి అధ్యక్షుడు వాళ్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీసాల చంద్రయ్య , మాధవరం కాంతారావు రానున్నట్టు తెలిపారు. కాబట్టి మండల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల ప్రబారీలు, మండల ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు జిల్లా ప్రజాధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల కమిటీలపై చర్చించడం కోసం అందరూ తప్పకుండా హాజరు కావాలని సూచించారు.

## 5న రాయికోడ్ ఆత్మ కమిటీ సమావేశం

**రాయికోడు, మే 3, (జనం సాక్షి)**



రాయికోడ్ డివిజన్ లోని,వట్పల్లి, రాయికోడు, మునిపల్లి మండలాల ఆత్మ బ్లాక్ స్థాయి సమావేశాన్ని ఈనెల 5న నిర్వహించనున్నట్లు చైర్మన్ కచూర్ రావు తెలిపారు. సమావేశంలో ఆత్మ కమిటీ సభ్యులందరితో పాటు వ్యవసాయ శాఖ డివిజన్ ఏడిఏ, డివిజన్ పరిధిలోని ఏవోలు, ఏఈవోలు పాల్గొంటున్నట్లు చెప్పారు. ఉదయం 10:30 గంటలకు రాయికోడ్ లోని రైతు వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం లో ఆత్మ యొక్క లక్ష్యాలు, ఉద్దేశాలు,పత్తి పంట యాజమాన్య పద్ధతి,ఫార్మర్ రిజిస్ట్రీ,రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,నాణ్యమైన విత్తనాలు, రైతన్నకు నేస్తం.వీటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. మొట్టమొదటి సారిగా నిర్వహించనున్న ఈ సమావేశానికి మూడు మండలాలలోని ఆత్మ కమిటీ సభ్యులతో పాటు రైతులందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రాహుల్ ప్రకటనతోనే.. భాజపా కులగణన ప్రకటన

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్**

**న్యాల్ కల్, మే 03, (జనం సాక్షి) :**



దేశవ్యాప్తంగా కులగణన చేపడుతామని రాహుల్ గాంధీ ప్రకటన తోనే.. భాజపా "జనగణనతో పాటే కులగణన" చేపడతామని, రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతుందని కేంద్ర మంత్రి ప్రకటించడం.. ఇది రాహుల్ గాంధీ విజయమని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం న్యాల్ కల్ మండలం, డప్పూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు "జనం సాక్షి"తో మాట్లాడుతూ.. ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ సాధించిన విజయమన్నారు. బీసీ కులగణన చేపట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి చొరవతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు యువ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకను సరిహద్దు దాటిస్తే చర్యలు

**జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి**

**న్యాల్ కల్, మే 03, (జనం సాక్షి) :**



నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా కొనసాగిస్తే చర్యలు తప్పవని జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి అక్రమార్కులకు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి ఆదేశం మేరకు శనివారం న్యాల్ కల్ మండలం, తెలంగాణ - కర్ణాటక సరిహద్దు, జహీరాబాద్ - బీదర్ రోడ్డు, హుస్సెల్లి గ్రామ శివారులోని చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతం నుండి కర్ణాటకలోని బీదర్ పట్టణానికి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించడం చట్ట విరుద్ధమన్నారు. అక్రమంగా ఇసుకను సరిహద్దు దాటిస్తే మైనింగ్ శాఖ నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. జహీరాబాద్ డిఎస్పి, ఆర్డీఓ ఆదేశాల మేరకు స్థానిక హద్దునూరు పోలీసులు, రెవెన్యూ అధికారులు అనునిత్యం గస్తీ నిర్వహించినట్లు ఆర్డిఓ స్పష్టం చేశారు. స్థానిక తహసిల్దార్ రాజిరెడ్డితో కలిసి పరిశీలించారు.

## వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట

**కొల్చారం, మే 3 (జనం సాక్షి):** మండలంలోని కిష్టాపూర్ గ్రామస్తుల సమక్షంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. పురోహితులు మాణిక్యరావు, అరవిందచారి బృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య గణపతి పూజ, లక్ష్మీదేవి అమ్మవారి పూజ తో పాటు బొడ్డు రాయి గ్రామములో ఊరేగించారు. అనంతరం జాలాభిషేకం,పుష్పాభిషేకం, ధాన్యాభిషేకం నిర్వహించి బొడ్డురాయిని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కుల మత వర్గ తారతమ్యం లేకుండా పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తా

**- వ్యాపారవేత్త నరేష్ రావు**

**కొల్చారం, మే 3 (జనం సాక్షి):**



మానవసేవయే మాధవ సేవ... ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న చందంగా మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం అంసానిపల్లి గ్రామానికి చెందిన వ్యాపారవేత నరేష్ రావు తన సొంత గ్రామంలో ధార్మిక కార్యక్రమాలు... ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తున్నారు. గ్రామానికి చెందిన సోమిశెట్టి రామారావు, అంజమ్మల కుమారుడైన నరేష్ రావు శనివారం గ్రామంలో తాగునీటి సమస్య కోసం తన వంతుగా మూడు బోరు మోటర్లు ప్రజల దాహార్తి తీర్చేందుకు అందజేశారు. అలాగే అంసానిపల్లి రేణుక ఎల్లమ్మ గుడికి తన వంతు సహాయంగా ధ్వజస్తంభ ప్రతిష్టకు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబ సభ్యులకు రేణుక ఎల్లమ్మ తల్లి ఎల్లవేళలా తోడుండాలని గౌడ సంఘం సభ్యులు కోరుకుంటున్నట్లు తెలిపారు. వీరభద్ర ఆలయానికి రెండు లక్షల పదహారు వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. పేద కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. రాజకీయాలకతీతంగా అందరితో కలిసి అంసాన్పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురు పీఠం నిర్మాణం కోసం భక్తులు సహకరించాలి

**ట్రస్ట్ చైర్మన్ శివ కుమార్ గౌడ్ విజ్ఞప్తి**

**శివ్వంపేట మే 3 జనంసాక్షి:**



శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో శ్రీ గురు పీఠం చాటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ పంచాయతనం పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయాన్ని అందించాలని ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ శనివారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పీఠం నిర్మాణానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. దత్తాత్రేయ అవతారానికి ముగింపు లేదని, భగవంతుని 21 అవతారాల్లో ఆరవ అవతారము దత్తాత్రేయ మహాస్వామి అన్నారు. ఎల్లప్పుడూ యోగుల రూపంలో దత్తాత్రేయ స్వామి అవతరిస్తూ, ఈ ప్రాపంచిక విషయాలతో మాటిమాటికి మలినమవుతున్న మానవులందరినీ ప్రక్షాలన చేసి పునీతులను చేయడం సద్గతి ప్రాప్తించేలా ఆశీర్వదించడం శ్రీ దత్తాత్రేయ మహాస్వామి లక్ష్యంమన్నారు. భక్తులు వారి స్థాయికి తగినట్లుగా విరాళాలు అందించగలరని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్‌గా అందరిని కోరుతున్నానన్నారు. ఉచిత విరాలాలు ఇచ్చిన దాతలు వివరాలు చిరస్తాయిగా దేవాలయ ప్రాంగణంలో శిలాఫలకంపై ముద్రించబడతాయని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే నిర్మితం కానున్న రూపాలతో సహా శివకుమార్ గౌడ్ వెల్లడించారు. వివరాలకు కింది మొబైల్ 9849039272, 9100939272నంబర్లలను సంప్రదించవలసినదిగా శివకుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.



## నీట్ పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ

**మెదక్ జిల్లా బ్యూరో, మే 3 (జనం సాక్షి):**
4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 కు జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని అదనపు ఎస్పీ మహేందర్, నీట్ పరీక్ష సిటీ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ , డీఎస్పీ ప్రసన్నకుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో తరగతి గదులను తనిఖీ చేసి, నిఘా నేత్రాల (సీసీ కెమెరాలు), జామర్ల పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం -487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆర్ ముత్యం రెడ్డికి నివాళులు అర్పించిన నేతలు



**చిన్నశంకరంపేట, మే 3 (జనం సాక్షి)**
రామాయంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ రాజయ్యగారి ముత్యం రెడ్డి గారి నాల్గవ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామంలో శనివారం పలువురు నాయకులు నివాళులు అర్పించారు. శనివారం కామారం గ్రామంలోని ముత్యంరెడ్డి విగ్రహానికి శంకరంపేట సొసైటీ చైర్మెన్ రాజయ్యగారి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నేతలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ చైర్మెన్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్సీగా రామాయంపేట మాజీ ఎమ్మెల్యేగా సమితి అధ్యక్షులుగా మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ తదితర పదవులు చేపట్టి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజా సేవతో ఉమ్మడి మెదక్ జిల్లాలో నిజాయితీ కలిగిన నేతగా గుర్తింపు పొందారాని తెలిపారు ఈకార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కే. శ్రీమాన్ రెడ్డి,యల్. రామకిష్టయ్య, బిఆర్ ఎస్ నాయకులు కే. లక్ష్మారెడ్డి, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ పాపయ్యగారి రాజిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి యాదవ్,ఆర్.వెంకటరెడ్డి ముదిరాజ్ సంఘం నాయకులు బండ్ల రాములు, గడిల సత్యం తో, పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.